## అదనపు ఈవీఎంల తరలింపు

మామిళ్లగూడెం, నవంబర్ 25: జిల్లాలోని ఈవీఎం గోడౌన్‌లోని అదనపు ఈవీఎంల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అవసరాలకు 200 షబుయులను పంపిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ నుంచి జిల్లాకు కేటాయించిన అదనపు సీయులను పంపించే ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు

# కాంగ్రెస్ గ్యారెంటీలు.. నీటి మూటలే


ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి పువ్వాడ


బీఆర్ఎస్‌లో చేరుతున్న అక్రం అలీ


బీఆర్ఎస్‌లో చేరుతున్న శ్రీనివాసరావు

ఖమ్మం, నవంబర్ 25: కాంగ్రెస్ గ్యారెంటీలు.. నీటి మీద మూటల్లాంటివి అని మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరం 14వ డివిజన్ లో అజయ్‌కుమార్ శనివారం ఉదయాన్నే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమ్మా పింఛన్ నెల నెలా వస్తుందా.. మళ్లీ కేసీఆర్‌ను గెలిపించండి.. పింఛన్‌ను రూ.3 వేలు చేస్తాడు, సన్నబియ్యం ఇస్తాడు.. అంటూ అజయ్‌కుమార్ వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. పువ్వాడకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికి, హారతులు ఇచ్చి తిలకం దిద్ది స్వాగతం పలికారు. డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పువ్వాడకు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం అభివృద్ధి చూసి తనకు ఓటు వేయాలని పువ్వాడ కోరారు. అభివృద్ధి అగకూడదు అంటే అజయ్ అన్నను మళ్లీ గెలిపించాలని, మరింత అభివృద్ధి చేసి మీకు చూపిస్తా.. అని పేర్కొన్నారు. స్థానిక అభ్యర్థిని ఆదరించాలని, సత్తుపల్లి నుంచి వచ్చి ఇక్కడ పోటీ చేస్తున్న వ్యక్తులను గెలిపిస్తే మీకు కనిపించడు.. అని గుర్తు చేశారు. ప్రచారంలో కార్పొరేటర్ కురాకుల వలరాజు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు అక్రం అలీ

ఖమ్మం నగరం 38వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు సయ్యిద్ అక్రం అలీ బీఆర్ఎస్ నాయకుడు ఇస్సాక్ అధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి అజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అక్రం అలీ పార్టీలో చేరడంతో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలింది. అజయ్‌కుమార్ చేసిన అభివృద్ధే వారికి శ్రీరామరక్ష అని అక్రం అలీ అన్నారు. కార్యక్రమంలో ఖమర్, షౌకత్ అలీ, చోటు, తాజ్‌ఉద్దీన్, పాన్‌షాప్ అసోసియేషన్ నాయకులు కాఫీల్ ఉన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చల్లగుండ్ల శ్రీనివాసరావు, నరేష్, ద్రౌపతి, శ్రీవిద్య శనివారం కుర్రా భాస్కర్‌రావు, ఉప్పెర్ల కొండల్ అధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యరర్థి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ గెలుపు కోసం పని చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు.

**బీఆర్ఎస్ వస్తేనే పేదలకు భరోసా..**

**ఇంటింటి ప్రచారంలో**

**మంత్రి అజయ్‌కుమార్**

**బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులు**


## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-1 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్యా స్వప్న**, D/o : **బాలు, వయస్సు** : 22సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : భీమ్‌సింగ్ తండా గ్రామం, టేకులపల్లి, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో రఘునాథపాలెం మండలం, మంచుకొండ గ్రామపంచాయితీ పరిధిలో, మంచుకొండ రెవిన్యూ గ్రామసర్వే నెంబరు : 357/ఆ/5, 357/ఆ/6/1, 357/ఆ/6/2, 358/ఈ/1, 358/ఈ/3, 357/ఆ/7, 358/రు/2, 358/రు/3/1, 358/రు/3/2 మిం.లే. Hanuman Nagar నందు గల ప్లాటు నెంబరు : 92,**డాక్యుమెంట్ నెం. 1696/2023**, విస్తీర్ణము : 222-22 చ॥గ॥ = 185-79 చ॥మీ॥ గల స్థిరాస్థి నివేశన ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు**: ప్లాటు నెంబరు.77, **పడమర** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరము** : 40 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణము** : ప్లాటు నెంబరు 91.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542



## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-1 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పాలుగుడి కల్పన**, W/o : **నరసింహారావు, వయస్సు** : 32 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 3-1-206, పంపింగ్‌వెల్ రోడ్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం రి జిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండల పరిషత్ అమ్మపాలెం గ్రామపంచాయితీలో చేరిన అమ్మపాలెం గ్రామరెవిన్యూ రికార్డుకు చెందిన సర్వే నెంబరు : 583, 584 గా గల భూమిలో చేసిన ప్లాట్లు మింజుమలే ప్లాటు నెంబరు 127, **డాక్యుమెంట్ నెం. 1725/2021**, విస్తీర్ణము : 183-33 ఇందుకు సరియగు 153.28 చ॥మీ॥ గా గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు**: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెంబరు. 126 స్థలము, **ఉత్తరము** : సంక్రాంతి వెంకటనర్సయ్య గారి భూమి, **దక్షిణము** : ప్లాటు నెంబరు 128 స్థలము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542



## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బొల్లు కోటేశ్వరరావు**, S/o : **వెంకటయ్య, వయస్సు** : 42 సం॥లు, **వృత్తి** : సుతారిమేస్త్రి, **నివాసం** : ఇ.నెం. 5-2-63/1, శాంతినగర్, ఖమ్మం నగరము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం అర్బన్ మండలము, ఖమ్మం నగర మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో పాకబండ రెవిన్యూ సర్వే నెం. 106/ఉ మిం॥లే రామచంద్రానగర్, Near SBIT నందు గల ఖాళీ స్థలము నెం. (62/1), విస్తీర్ణం : 112-50 చ॥గ॥ =94-06 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం. 865/2023** త్రికోణముగా గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు**: 40-0' వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 62, **దక్షిణం** : కొల్లు లేడయ్య గారి ఖాళీ స్థలము.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542


# 'కోడ్' ఉల్లంఘనలు సహించేది లేదు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్


అర్ధరాత్రి నగరంలో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్న కలెక్టర్

మామిళ్లగూడెం, నవంబర్ 25: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనను సహించేది లేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ హెచ్చరించారు. కలెక్టర్ శుక్రవారం అర్ధరాత్రి స్వయంగా నగరంలో విస్తృత తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా నయాబజార్, వెంకటేశ్వరనగర్, బొక్కలగడ్డ, సారధినగర్, గొల్లబజార్, గాంధీక్, చర్చి కాంపౌండ్, తుమ్మలగడ్డ, నిజాంపేట, జడ్పీసెంటర్లలో అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. శుక్రవారం నగరంలో 3ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు తెలిపారు. నగరంలో పలు చోట్ల ఓటర్లకు డబ్బులు పంచుతుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 23 ఎంసిసి టీములు, 17 ఎస్ఎస్టీ టీములు, 20 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఏర్పాటు చేసి 24/7 నిరంతర నిఘా పెట్టినట్లు, 12 ఇంట్రా స్టేట్, 6 ఇంట్రాడిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. అక్రమాలు దృష్టికి వస్తే, సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, సి విజిల్ ఎస్పీ ద్వారా ఫిర్యాదు స్తే, నిఘా టీమ్ 20 నిమిషాల్లో ఘటన స్థలానికి చేరుకుంటుందని, ఫిర్యాదుదారు వివరాలు బహిర్గతం కావని, 100 నిమిషాల లోపు ఫిర్యాదుపై చర్యలు పూర్తి అవుతాయని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, దీనిని నోటుకు అమ్ముకోవద్దని, నైతికతతో ఓటువేసి, సామాజిక బాధ్యత అని కలెక్టర్ తెలిపారు.

### నూతన ఈవీఎం గోడౌన్ ప్రారంభం

నూతన కలెక్టరేట్ ఆవరణలో రూ.278 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈవీఎం, వీవీప్యాట్ గోడౌన్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ శనివారం ప్రారంభించారు. ఈవీఎంల భద్రతా అవసరాలు, ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకప్ తదితర అవసరాలకు నూతన గోడౌన్‌ను ఉపయోగించనున్నటు కలెక్టర్ తెలిపారు.


## PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Kallur Branch Rep. by its Branch Manager it is stated that **Smt. Velpula Srilaxmi,** W/o. Kali, Aged : 32Years, **Occ :** House wife, **R/o.** H.No.2-94, Chinthagudem Village @ Muthagudem Village, Penuballi Mandal, Khammam District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**PROPERTY TO BE MORTGAGED**

Vacant place to an extent of 151.25 Sq.yards bearing Sy.No. 188/2 situated at Chinthagudem Village@Muthagudem Village, Penuballi Mandal, Khammam District SRO : Limits Sathupalli, bounded by : **EAST**: Place of Velupa Veeraiah, 41 feet, **WEST:** Place of Velpula Koteswara Ra, 39 feet, **NORTH:** 12 feet width road, 34 feet, **SOUTH**: Place of Gosu Chinna Krishnaiah, 34 feet.

**PALIVELA GANESH BABU**
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem
Dt: 25.11.2023



## ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **రతికంటి రమేష్** S/o : **(లేటు) కృష్ణమూర్తి, వయస్సు** : 33 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : సత్తుపల్లి గ్రామం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, సత్తుపల్లి గ్రామ పంచాయితీ, సత్తుపల్లి గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా కాకర్లపల్లి రోడ్ నందు 2-30వ నెంబరు ఇంటికి దక్షిణముగా వున్న నివేశన స్థల సర్వే నెం. 144/అ, మింజుమలే 140 చ॥గ॥ సరియగు 117.058 చ॥మీ॥లు **డాక్యుమెంట్ నెం. 189/2002** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు**: సత్తుపల్లి నుండి కాకర్లపల్లి పోవు ఆర్&బి రోడ్డు, అమ్మిన ఆస్తి వెడల్పు 16.85 చ॥అ॥, **దక్షిణం** : ఈ రోజున మాచే రిజిస్ట్రీ పొందిన గుడిమెట్ల నాగలక్ష్మీ గారి ఇదే సర్వే నెంబరు భూమి -అమ్మిన స్థలము పొడవు 74అడుగులు, **పడమర** : గంగిశెట్టి కృష్ణారావు గారికి మీకు మరియు రతికంటి మురళీకృష్ణ గారల జాయింట్ ప్రహరిగోడ - అమ్మిన స్థలము వెడల్పు 14.55 చ॥అ॥, **ఉత్తరం** : ఈ రోజున మాచే రిజిస్ట్రీ పొందిన రతికంటి మురళీకృష్ణ గారి ఇదే నెంబరు ఖాళీ స్థలము - అమ్మిన స్థలము పొడవు - 74 అడుగులు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542



మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616


## స్మార్ట్‌కిడ్జ్‌లో ఓటు అవగాహన ర్యాలీ


ఓటు ఆకారంలో స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 25: ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల చిన్నారులు శనివారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల చిన్నారులు ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్లకార్డులతో ర్యాలీ చేశారు. తొలుత పాఠశాల చిన్నారులు ఓటు ఆన్ నవంబర్ 30 అనే అక్షరాల ఆకారంలో కూర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లిటిల్ ఇండియన్స్ హైస్కూల్‌లో ఓటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జ్యోత్నశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వజ్ఞ పాఠశాలలో ఓటుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. డైరెక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొలిపార నీలిమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds


**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

**HOUSE FOR SALE**



★ఖమ్మం సూర్యానగర్‌లో దరిపల్లి ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర నూతనముగా నిర్మించిన ఇల్లు 25 లక్షలలో అమ్మకానికి కలవు. సంప్ర : 8185821113
KMM

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.